KAPIL GROUP
Trust, Reliability & Service Synonymous with Kapil Chits
visit us: www.kapilchits.com
KAPIL CHITS
SMALL SAVINGS GROW BIG WITH KAPIL
39



# NGO providing free treatment to elderly

## RK Mother Teresa Elder Care Center has catered to over 3000+ abandoned, old, sick patients without charging them a penny








- **At present, 36 patients are being treated at the center**
- **Catered to over 3000+ patients**
- **46 bedded hospital**

MEGHNA NATH

**Secunderabad:** As elders need more care, there are many senior citizens who have no one to take care of them. Due to their deteriorating health and without proper support, they could end up with complications that require proper treatment. Meet Dr Ramakrishna, a physiotherapist, who for the past 10 years is treating old age persons at RK Mother Teresa Elder Care Center, located at Janakpuri Colony, Karkhana.

In 2010, RK Mother Teresa Elder Care Center began its services to provide better treatment to senior citizens. The center aims to provide free modern medical treatment and accommodation to the needy people. Treatment for all type of chronic diseases including paralysis, brain tumor, cardio-vascular diseases, asthma and many more are provided here.

### The turning point

For 30-year-old Dr Ramakrishna, the uneventful death of his mother Ramuluamma was a turning point in his life. He said, "My mother suffered from a brain tumor and due to lack of proper treatment she lost her life. So, I took an oath to provide proper medical treatment to needy and urban people who suffer from chronic health problems." The centre has 22 staff members including two general physicians and a physiotherapist, who take care of the patients. The NGO is run by crowdfunding and interested people donate items that are required for the elderly. There are 46 beds for the patients. Even doctors from various hospitals (KIMS hospital, Apollo hospital) cater to free checkups for the patients every weekend. The medicine and other provisions are provided by Cyberabad police commissioner VC Sajjanar. Surya Kumari, (60) a patient at the health center, said," I am suffering from type 2 diabetes and Alzheimer and also I met with an accident last year, I was brought here by my relatives. Presently my treatment is going on here."

"I met with serious RTC bus accident in 2016, my left leg got fractured and I was treated over here and within six months I recovered and now I am leading a normal life," said Annapurna, a patient.

# Tragedy spurred this doc to aid those who have no one

Moulika.KV@times group.com

**Hyderabad:** Most police personnel who deal with accident and domestic abuse victims in the city, know Vongu Ramakrishna. For he is the man they reach out to, to rehabilitate them. At Ramakrishna's shelter home in Secunderabad, victims are not just kept out of harm's way but also provided with treatment and support to eke out a living for themselves. The shelter also houses 60 senior citizens, all abandoned by their families.



Ramakrishna's shelter not only provides treatment but also gives residents support for employment



**CITY OF ANGELS**

The journey of this young 30-year-old physiotherapy specialist started about 10 years ago when he lost his mother to brain tumour. "She was only 33. My mother never got proper medical care when she needed it. It was too late by then time we were told she was suffering from brain tumour," Ramakrishna said and added, "After that, I decided I will do whatever I can to help people from going through the pain and suffering that my mother went through."

While it started with small gestures, about seven years ago he built the centre with his savings. So far, Ramakrishna has helped over 300 people. Speaking to TOI, Annapurna, one of the road accident victims said, "The reason I am alive today is only because of Ramakrishna sir. I came under a bus a few years ago, while returning home after work and was very seriously injured. Had it not been for him — he spent lakhs on my treatment, provided post-operative care — my poor family would never be able to afford my treatment. Later, he give me a job at his own centre." Annapurna is currently working as a nurse at Ramakrishna's medical and elder care centre.

Familiar with his work for all these years, police officials now directly send some domestic abuse victims and even lost or abandoned senior citizens to Ramakrishna for help. In one such instance, Kavita, a 26-year-old domestic abuse victim, who suffered severe burn injuries about eight-months-ago after her husband doused her in kerosene and set her afire, was sent to Ramakrishna by the north zone police after she received initial treatment at Gandhi Hospital.

"I saw that Kavita received more than 60% burn injuries when the police directed her case to me. I was also informed that she was an orphan before she got married so she has no one to take care of her. We treated her for six months until she was fully recovered," said Ramakrishna. "Kavita is now a strong woman. She is working at a private firm and taking care of her five-year-old daughter all by herself," he added.

Ramakrishna is currently planning to set up his own building so that he can provide better medical facilities and shelter to all those people that he helps in future.

# వృద్ధుల బాగోగులు చూడడం అభినందనీయం

## రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి



వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న మంత్రి లక్ష్మారెడ్డి

**కార్ఖానా:** కంటోన్మెంట్‌లోని మహేంద్రహిల్స్‌లో ఏర్పాటు చేసిన మదర్‌థెరిసా హోలిస్టిక్ వెల్‌నెస్ సెంటర్‌ను రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఎమ్మెల్యే సాయన్న, హైకోర్టు మాజీ న్యాయమూర్తి శేషశయనారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకు ముందు జనక్‌పురి కాలనీలో కొనసాగుతున్న సెంటర్‌ను కూడా ఆయన సందర్శించారు. అనాథ వృద్ధులకు ఆసరా కల్పించి వారి బాగోగులు చూడడం అభినందనీయమన్నారు. ఇలాంటి కేంద్రాలకు ప్రభుత్వం తరపున తగిన సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు సభ్యుడు రామకృష్ణ, నిర్వాహకులు డాక్టర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు సేవ చేయడం ప్రశంసనీయం: జస్టిస్ చంద్రయ్య



వృద్ధురాలితో మాట్లాడుతున్న జస్టిస్ చంద్రయ్య

**కార్ఖానా:** కంటోన్మెంట్ జనక్‌పురి కాలనీలోని మదర్ థెరిస్సా వృద్ధాశ్రమాన్ని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ఛైర్మన్ జస్టిస్ చంద్రయ్య మంగళవారం సందర్శించారు. సంస్థ అందిస్తున్న సేవలపై వృద్ధులను అడిగి తెలుసుకున్నారు. బాబూ జగ్జీవన్‌రాం జయంతి సందర్భంగా ఆశ్రమం నిర్వాహకుడు డాక్టర్ రామకృష్ణతో కలిసి వారికి పండ్లు పంపిణీ చేశారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా వృద్ధులకు సేవ చేయడమంటే మాటలు కాదన్నారు. ఈ దిశగా మదర్ థెరిస్సా వృద్ధాశ్రమం అందిస్తున్న సేవలను ఆయన కొనియాడారు. ఇలాంటి సంస్థలకు చేయూతనిచ్చేందుకు దాతలు ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో మేనేజర్ నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

Eenadu Dt 06/04/22 Page No 02

# Sajjanar, family celebrate New Year at old age home



*Anupa V Sajjanar, wife of Cyberabad Police Commissioner VC Sajjanar, feeding an elderly at the RK's Mother Teresa Foundation on Friday.*

CITY BUREAU
Hyderabad

Cyberabad Police Commissioner VC Sajjanar said he wished to see no old age homes and incident of elderly parents being abandoned in the days to come. Sajjanar along with his wife Anupa V Sajjanar and their daughters Aditi and Niyati ushered in the New Year with the residents of RK's Mother Teresa Foundation and cut a cake with them.

The Commissioner said, "Children should never neglect or abandon their elderly parents. We should remember their sacrifices behind our success. It is the utmost responsibility of children to take good care of them."

"My wish has always been to see a society without any old age homes or elderly persons abandoned on road. We all need to strive to make it a reality," he added.

The Commissoner of Police appreciated the management of RK's Mother Teresa Foundation which also provides medical treatment to the residents.

# నిస్వార్థ సేవకు నిలువెత్తు సాక్ష్యం

మన తెలంగాణ/సిటిబ్యూరో :

జో కుచ్ హైనాతో హాథ్‌సే కహో – అన్న వాక్యం మహాత్మా గాంధీ ఆశయం. సబర్మతి ఆశ్రమ వాసులకు అది ఆదేశం. అది యావత్ ప్రపంచానికే దిక్సూచి. ఏదైనా చేయాలనుకుంటే, ఊరికే మాటలు కాదు...చేసి చూపించు – అని దీని సారాంశం. ఇటువంటి స్ఫూర్తి దాయకమైన మార్గంలో నిరాధారమైన బతుకులకు ఆలంబన డాక్టర్ బి. రామకృష్ణ సేవా ధర్మ తపన. అలాంటి బతుకులకు కేవలం వైద్యం చేయడమేకాక, పోషించే భారం కూడా నిర్వహించడం ఆయన ప్రవృత్తి. వీరి నిస్వార్థ సేవలకు గుర్తింపుగా 2013లో ఉత్తమ సేవ అవార్డు లభించగా, ఇటీవలనే రాష్ట్ర ప్రభుత్వం 'వైద్యరత్న' బిరుదుతో సత్కరించడం ఎంతైనా ముదావహం. 2007లో ఆర్. కె. మదర్ థెరిస్సా సేవా సంస్థను, 2014లో మాతృనికేతన్ నెలకొల్పి ఇప్పటివరకు దాదాపు 10వేల మందికి సేవలందించగలిగారు. ఇంకా మరికొన్ని వేల మందికి సేవ చేయాలన్న తపనతో ముందుకు సాగుతున్నారు. ఈ నేపథ్యంలో డాక్టర్ రామకృష్ణ లక్ష్యాలను తెలుసుకోడానికి చేసిన ప్రయత్నం ఇది.

*** డాక్టర్‌గా బాగా సంపాదించాలన్న ఆశ లేకుండా సేవామార్గంపై మొగ్గు చూపడానికి కారణం?**

–వైద్యం అందని గ్రామాలు ఎన్నో ఉన్నాయి. కనీస వైద్యం అందక అల్లాడే జనం కూడా ఎందరో ఉన్నారు. అది నా జీవితానుభవం. పదేళ్ల వయసులో సరైన వైద్యం మా గ్రామంలో అందక, ఎక్కడికో తీసుకెళ్లి వైద్యం ఇప్పించే స్తోమత లేక బ్రెయిన్ ట్యూమర్‌తో మా అమ్మ 35 ఏళ్ల వయసు లోనే కన్నుమూసింది. ఇంతకన్నా జీవితంలో విషాదం ఏముంది? ఇటువంటి పరిస్థితి మరెవరికీ రాకూడదనే డాక్టర్‌గా వృత్తి ధర్మంలో సేవా ప్రవృత్తిని మలుచుకున్నాను.

***ఆనాడు మీ గ్రామంలో ఎలాంటి వైద్యం అందుబాటులో లేదా? ఆనాటి మీ పరిస్థితులు వివరిస్తారా ?**

–మాది ఆంధ్ర లోని విజయనగరం జిల్లా బొబ్బిలి సమీపాన పెంట అనే పల్లెటూరు. మాది అతిసామాన్య వ్యవసాయ కుటుంబం. బొంగు రాములమ్మ, సింహాచలం నా తల్లిదండ్రులు. రైతు బతుకు ఎలా ఉంటుందో తెలియనిది కాదు. పైగా ఇప్పటికీ సరైన వైద్యం అందని మా గ్రామం లాంటి గ్రామాలు ఎన్నో ఉన్నాయి. అందుకనే ఎలాగైనా డాక్టర్ కావాలి. వైద్యం అందించి సాయపడాలన్న ఆలోచనలే నన్ను ముందుకు నడిపించాయి.



*** గ్రామీణ నేపథ్యం కలిగిన మీరు ఇక్కడ సేవాసంస్థను ఎలా ప్రారంభించగలిగారు?**

– కేవలం ఐదుగురి మిత్రుల సహకారంతోనే ఈ సంస్థ ఆవిర్భవించింది. హెల్త్ కేర్ సర్వీసెస్ ఎట్ హోమ్ అనే పద్ధతిలో ఇంటికి వెళ్లి నామమాత్రపు ఛార్జీతో వైద్యం అందించే వాళ్లం. ఇది చాలా మందిని ఆకర్షించింది. ప్రముఖుల నుంచి నిరుపేదల వరకు మా సేవ అందడంతో పేరు ప్రఖ్యాతులతోపాటు సంపాదన కూడా బాగుండేది. ప్రముఖ సినీ నటులు అక్కినేని నాగేశ్వరరావు దంపతులు, రావు గోపాలరావు దంపతులు, విబి రాజేంద్ర ప్రసాద్ వంటి సినీరంగ అగ్రశ్రేణి వారికే కాకుండా రేణుకా చౌదరి వంటి రాజకీయ నేతలకు, పూనం మాలకొండయ్య, సంజయ్‌జైన్ వంటి ఐఎఎస్ సీనియర్ అధికారులకు కూడా సేవలందించే అవకాశం కలిగింది.

*** ఇప్పటికీ అది అలాగే సాగుతోందా?**

–మా పద్ధతిని కార్పొరేట్ రంగం అందిపుచ్చుకోడంతో మాకు తీవ్ర ఇబ్బంది ఏర్పడింది. సంపాదన సన్న గిల్లింది. చేసేది లేక దాతలను ఆశ్రయించ వలసి వస్తోంది. కొద్దోగొప్పో కొంతవరకు సాయం అందుతున్నా అనుకున్నవన్నీ నెరవేరడానికి తగిన ఆర్థిక స్తోమతు ఉండడం లేదు.

*** మరి మీ సిబ్బందికి జీతభత్యాలు ఇవ్వ గలుగుతున్నారా ?**

–కార్పొరేట్ స్థాయిలో ఉండక పోవచ్చు. కానీ వారిని మా కుటుంబ సభ్యుల్లా ఎలాంటి కష్టం రాకుండా చూసుకోగలుగుతున్నాం. కేవలం జీతాల కోసమే మా సంస్థలో ఎవరూ పనిచేయడం లేదు. సేవా ప్రవృత్తి లేకుంటే ఎవరూ ఇక్కడ పని చేయలేరు. కొన్ని సంఘటనలు మీ ముందుంచుతాను. మాసంస్థ నర్సులు అన్నపూర్ణ, తులసి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడినప్పుడు మేం వారికి అండగా నిలబడి లక్షలు ఖర్చుతో వైద్యం అందించ గలిగాం. 18 శస్త్ర చికిత్సలు చేస్తేనే కానీ అన్నపూర్ణ బతికి బయటపడలేదు. కాలు విరిగిన తులసి వేగంగా కోలుకోగలిగింది. దీనికంతటికీ దాదాపు 25 లక్షలు ఖర్చయింది. అనాథ భూలకి 2015 లో మాసంస్థ తరఫున పెళ్లి చేశాం. ఇలా ఎన్నో కార్యక్రమాలు చేపట్ట గలిగాం.

*** ప్రస్తుత ఆర్థిక పరిస్థితి ఎలా ఉంది?**

–సికింద్రాబాద్ కార్ఖానా ప్రాంతం జనక్‌పురి కాలనీలోఅద్దె భవనం ఎబిఎం ప్లాజాలో లక్షలు వెచ్చించి సంస్థను నిర్వహిస్తుండడం కష్టంగానే ఉంటోంది. అందుకనే ఇదివరకు 50 పడకలు ఉండగా ఇప్పుడు 35 పడకలతోనే సరిపెట్టుకోవలసి వస్తోంది. దాతల ఆధారం గానే గత ఆరు నెలలుగా సంస్థ నడుస్తోంది.

*** ఆర్థిక బలోపేతానికి ట్రస్టు వంటిది ఏర్పాటు చేసుకోవాలన్న ఆలోచన రాలేదా?**

–ఇంతవరకు ఆ విధంగా ఆలోచించే అవసరం ఏర్పడలేదు. ఈ ఆలోచన భవిష్యత్ అవసరాల దృష్ట్యా మంచిదే. కానీ దాతల ఔదార్యంతోనే ఇది ఆధారపడి ఉంటుంది. సంస్థ సేవల్లో పాలు పంచుకొనే దాతలకు మేం ఎంతోరుణపడి ఉంటాం. 9959932323 ఫోన్ ద్వారా తమ సలహాలు సహకారం అందచేయవచ్చు.

*** ఇంతవరకు సంస్థ గురించే చెప్పారు. మీ కుటుంబం భవిష్యత్తు గురించి ఆలోచించడం లేదా?**

–'జగమంత కుటుంబం మనది' అన్నదే నా అభిమతం. సేవా ధర్మంలో నా కుటుంబం అంకిత భావంతో ఉంటుందే తప్ప ఎలాంటి ఇబ్బందులు పడడం లేదు. సంస్థ సేవ నుంచి వేరుగా కుటుంబాన్ని నేను ఊహించడం లేదు. పేద ప్రజల హృదయాల్లో నిలిచిపోవాలన్నదే నా ఆకాంక్ష.



# వృద్ధుల సేవే పరమావధిగా..



వైద్య పరీక్షలు చేస్తూ..

**కార్ఖానా, న్యూస్‌టుడే:** కన్నబిడ్డల ప్రేమకు దూరమై వయోభారంతో కుంగిపోతున్న వారికి నేనున్నానంటూ ముందుకొచ్చి వారి ఆలనాపాలనా చూస్తున్నారు డాక్టర్ రామకృష్ణ. వారికి అన్ని తానై వ్యవహరిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. రామకృష్ణది విజయనగరం జిల్లా బొబ్బిలి మండలం పెంట గ్రామం. తల్లిదండ్రులు రాములమ్మ, సింహాచలం. మారుమూల గ్రామం కావడంతో సరైన వైద్య సేవలందక అనారోగ్యంతో ఉన్న ఆయన తల్లి అతని చిన్నతనంలో చనిపోయింది. సరైన వైద్య సేవలందక మరొకరు మృతి చెందకూడదనే డాక్టర్ కావాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు. 2011లో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ నుంచి డాక్టర్ పట్టా అందుకున్నాడు. 2014లో కంటోన్మెంట్‌లోని జనక్‌పురి కాలనీలో మదర్ థెరిస్సా వృద్ధాశ్రమాన్ని స్థాపించాడు. అప్పటి నుంచి వయోవృద్ధులను చేరదీస్తూ వారికి వైద్యసేవలతోపాటు అన్నిరకాలుగా అండగా ఉంటున్నారు. ప్రస్తుతం ఆశ్రమంలో దాదాపు 40మంది వృద్ధులు ఆశ్రయం పొందుతున్నారు. రామకృష్ణ సేవలు గుర్తించి పలువురు ప్రముఖులు ఆశ్రమాన్ని సందర్శించారు.



## వృద్ధాశ్రమాలు అవసరం లేని రోజులు రావాలి: - డా.రామకృష్ణ

వృద్ధాప్యంలో కుటుంబసభ్యుల ఆప్యాయత వారికి ఎంతో అవసరం. రోజులు మారుతున్నాయి. కొంతమంది పిల్లలు తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తున్నారు. వృద్ధాప్యం వచ్చిన తరువాత వారిని వృద్ధాశ్రమాల్లో వేస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. ముందుముందు వృద్ధాశ్రమాలు అవసరం లేని రోజులు రావాలి. మా ఆశ్రమంలో వృద్ధులకు ఉచిత భోజనం, వసతి, ఫిజియోథెరపీ సేవలందిస్తున్నాం. ఇందుకు దాతల సహకారమూ ఉంది. ఎవరైనా తమ ఆశ్రమంలో వృద్ధులను చేర్పించాలనుకుంటే నేరుగా సంప్రదించవచ్చు.

# ఉచిత వైద్య శిబిరం



శిబిరంలో పోలీసులు, ఆసుపత్రి సిబ్బంది

**కార్ఖానా, న్యూస్‌టుడే:** కంటోన్మెంట్ మూడో వార్డులోని జనక్‌పురి కాలనీలోని మదర్‌థెరిస్సా వృద్ధాశ్రమంలో శుక్రవారం ఉచిత నేత్ర, వైద్య శిబిరం నిర్వహించారు. సరోజిని ఆసుపత్రి వైద్యులు ఆశ్రమంలోని వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను అందజేశారు. ముఖ్య అతిథిగా హాజరైన కార్ఖానా సీఐ మధుకర్‌స్వామి మాట్లాడుతూ వృద్ధులు చిన్న పిల్లల్లాంటి వారని, వారిని ఆప్యాయంగా చూసుకుంటే ఎంతో మురిసిపోతారని అన్నారు. కుటుంబ సభ్యులు వృద్ధులకు ప్రేమతో చూడాలని ఆయన సూచించారు. డాక్టర్ రమేష్ వైద్యుల బృందం వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో ఆసుపత్రి నిర్వాహకులు రామకృష్ణ, కార్ఖానా ఠాణా డీఐ నేతాజీ, ఎస్సైలు సందీప్‌రెడ్డి, రవిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ రామకృష్ణకు 'ఇండియన్ హ్యూమానిటేరియన్' అవార్డు

• రామకృష్ణను సన్మానించిన దర్శకుడు రాజమౌళి, సిపి సజ్జనార్



మన తెలంగాణ/హైదరాబాద్: ప్రముఖ సంఘసేవకులు, మదర్‌థెరిస్సా సేవా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ బొంగు రామకృష్ణకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఇండియన్ హ్యూమనిటేరియన్ అవార్డు లభించింది. ప్రముఖ ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ వ్యవస్థాపకులు, ఎడిటర్ డాక్టర్ కె.వివేకానంద బాబు సంస్థ తరపున ఈ అవార్డు అందచేశారు. కరోనా మహమ్మారి తీవ్రంగా విజృంభిస్తున్నా వెనుకడుగు వేయకుండా వృద్ధులకు, రోగులకు వైద్యపరంగానే కాక, వారికి అన్ని విధాలా ఆసరా కల్పిస్తూ డాక్టర్ రామకృష్ణ సేవలు చేయడం ఎంతో అపూర్వమని, ఈ విధంగా సేవ చేసేవారు అరుదుగా ఉంటారని వివేకానంద బాబు ప్రశంసించారు. ప్రఖ్యాత సినీ దర్శకులు రాజమౌళి, సంగీత దర్శకులు కీరవాణి తదితర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం నాడు మదర్ థెరిస్సా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ రామకృష్ణకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి సజ్జనార్ సత్కరించారు. డాక్టర్ రామకృష్ణ కొన్నేళ్ల క్రితమే హైదారాబాద్ కార్ఖానాలో మదర్ థెరిస్సా హెల్త్ కేర్ సంస్థను నెలకొల్పి వృద్ధులకు, అనాథలకు సేవలు అందిస్తున్నారు. గతంలో ప్రభుత్వపరంగా, సంస్థల పరంగా అనేక బిరుదులు, సన్మానాలు పొందారు.

19

# Old age home receives four to five calls daily for admissions

▶ From P 1

There are at least five patients at one old age home in the city now, who are still awaiting their families, who have cited various reasons for their inability to take them back.

In one such heart-wrenching incident, 87-year-old inmate Anjamma, 87, (name changed), recently died waiting to hear from her family members.

"The family members would call and ask about her health in the beginning but stopped calling after we informed them that her condition was deteriorating due to the after-effects of the coronavirus disease. After a few days, when we informed them about her death, they asked us to perform her final rites," said Dr Ramakrishna.



With increasing admissions, the facility is running out of space

At least half a dozen old age homes that **TOI** spoke with confirmed a sharp increase in numbers of senior citizens being dropped at their facilities.

Mohammad Abdul Wasif, general secretary, Fathima old age home in Falaknuma said, "We are receiving continuous calls, at least four to five calls in a day, about senior citizens looking for a place to stay. There is also an increase in admissions because people do not want to keep the elderly at home if they contract Covid-19."

Wasif said he is running out of space as they have a capacity of 55 people and currently there are 46 inmates.

"There is also staff crunch and it is very difficult to manage when the inmates fall sick," said Wasif. Shyam Kumar, advocacy officer, HelpAge India said the overall experience reflects a growing sense of vulnerability and uncertainty emerging as the common thread. "There are also cases where families have not come to take the bodies of their parents," Kumar added.

Copyright © 2021 Bennett, Coleman & Co. Ltd. All rights reserved. For use on Magzter platform only.

# A home for the neglected and abandoned under threat of closure due to lack of funds

Moulika.KV@timesgroup.com

**Hyderabad:** An care facility for the elderly in Secunderabad is struggling to survive due to lack of funds.

According to Ramakrishna who runs the centre, about 60 senior citizens who are staying in the centre at Kharkhana in Secunderabad might have to go back to the streets if they do not get any support from the government.

"At present, we do not have anyone to help us with the funds for medicines or food. I do my bit with the help of a few well-wishers, but I am not sure how long I can continue," said Rama Krishna.

Syed Omar



**HELPING OUT:** An elderly woman speaks to a doctor at the facility

Fifty-two-year-old EB Jayashree lost all sensation in her upper body and legs a few years ago due to a blood clot in her brain. She is still bedridden, but her health condition has improved thanks to the help and support of Rama Krishna who set up the elder care centre that works to rescue, rehabilitate, and provide healthcare for senior citizens.

"I was a teacher before I got this neuro problem in 2014. It all started with a simple headache. Within few days I was completely bedridden and had no one to take care of me. My sister is married, and all other relatives are busy with their own lives," Jayashree said.

Sixty-five-year-old Annapurna was dehydrated and was suffering with high temperature when Rama Krishna rescued her from a bus stop. She was found lying on a pavement at RTC cross roads under the scorching sun, with no food or water. Annapurna, who has been abandoned by her family, was shifted to a hospital for emergency treatment and is now staying at the elder care centre.

A 72-year-old who, was shy at first but opened up a later, confessed, with a faint smile on his face: "My son and daughter-in-law had abandoned me. I have been living here for the last few years and I am happy. It was only after Rama Krishna approached me and convinced me to come and stay at the home that my life changed."



వృద్ధులకు పండ్లు పంచిపెడుతున్న సీపీ సజ్జనార్

# వృద్ధాశ్రమాలు అవసరం లేని సమాజం రావాలి

**- తల్లిదండ్రులపై ప్రేమాభిమానాలను చూపాలి**

**- సైబరాబాద్ సీపీ వీసీ.సజ్జనార్**



ప్రభ న్యూస్, హైదరాబాద్ : వృద్ధాశ్రమాలు అవసరంలేని సమాజం రావాలని సైబరాబాద్ పోలీసు కమిషనర్ వీసీ సజ్జనార్ అన్నారు. ప్రతిఒక్కరూ తల్లిదండ్రులపై ప్రేమాభిమానాలను చూపాలన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కార్ఖానాలోని జనక్ పూరి కాలనీ ఏబీఎం ప్లాజాలోని ఆర్కేఎస్ మదర్‌థెరిస్సా ఫౌండేషన్, మెడికల్ హోమ్‌సెంటర్, వృద్ధాశ్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై జెండావిష్కరించి, స్వాతంత్ర్యోద్యమ నాయకులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భద్రత, సురక్షితకోసం, అభివృద్ధికోసం ప్రతిఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. వృద్ధుల ఆశ్రయం కోసం, వారి వైద్యసాయానికై మంచి మెడికల్ హోమ్ సెంటర్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉన్నప్పటికీ, అదే సమయంలో వృద్ధాశ్రమాల అవసరంలేని సమాజం రావాలని, అందుకోసం ప్రతిఒక్కరూ పాటుపడాలన్నారు. డాక్టర్ రామకృష్ణ తనకు రెండు సంవత్సరాలుగా తెలునునని ఆయన సమాజానికి ఎంతో సేవ చేస్తున్నారన్నారు. నేటి సమాజంలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయని.. కంటికి రెప్పలా కాపాడుకుంటూ కని, పెంచి, విద్యాబుద్ధులు నేర్పి ప్రయోజకులను చేసిన తల్లిదండ్రులను వారి పిల్లలు నిర్లక్ష్యం చేయడం సరికాదని, తల్లిదండ్రులు ప్రత్యక్షదైవాలని గుర్తించాలని, తల్లిదండ్రులే నిజమైన ఆస్తి, సంపద అని నేటి యువత గుర్తించాలన్నారు. వృద్ధాశ్రమానికి సహాయపడుతున్న కార్ఖానా పోలీసులకు, డాక్టర్ రామకృష్ణ, ఆయన బృందానికి ధన్యవాదాలు తెలిపి, డాక్టర్ రామకృష్ణను శాలువాతో సత్కరించారు. సైబరాబాద్ పోలీసుల తరుపున ఆర్కేఎస్ మదర్ థెరిస్సా ఫౌండేషన్‌కు ఏదైనా సాయం కావాలన్నా చేసేందుకు సిద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్కేఎస్ మదర్ థెరిస్సా ఫౌండేషన్ మేనేజర్ నాగభూషణం, డాక్టర్ ఛత్రి, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ ప్రమోద్, ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ ఆనంద్, సికింద్రాబాద్ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ వీ.శ్రీనివాస్, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ డైరెక్టర్ లయన్ సురేశ్ కుమార్, కార్ఖానా ఇన్‌స్పెక్టర్ మధుకర్‌స్వామి, ఎస్ఐ సందీప్‌రెడ్డి, ఎస్ఐ అవినాష్, రాబిన్‌హుడ్ ఆర్మీ వలంటీర్ నరేశ్, కృష్ణ చౌదరీ, జోష్ వెబ్‌సైట్ వాలంటీర్లు మదన్ కుమార్, సైబరాబాద్ సీపీ పీఏ శ్రీధర్, ఆర్ఐ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# సేవలో మాతృత్వం.. సహాయంలో దాతృత్వం

## - ఆర్.కె. మదర్ థెరిస్సా సేవాసంస్థ ఆదర్శం

హైదరాబాద్, (ప్రజాశక్తి) : పేదలకు, అనాథలకు ఉచితంగా వైద్య సహాయం అందిస్తామని ప్రభుత్వం గొప్పగా చెప్పుకొంటున్నా ఆచరణలో మాత్రం శూన్యమే. ఈ గొప్పలు వినడానికే తప్ప కనడానికి కనీసం ఆనవాళ్లు కూడా మిగలవు. ఇలాంటి పరిస్థితుల్లో దిక్కులేని అనాథలను, పేదలను అక్కున చేర్చుకుని ఉచితంగా, నిస్వార్థంగా సేవచేయడం మాటలు కావు. ఒకరోజు , రెండు రోజులుకావు నిర్విరామంగా గత కొన్నేళ్లుగా ఈ వైద్యసేవకు అంకితమవుతూ గుర్తింపు సాధించుకొంటున్న సేవాసంస్థ, ఆర్.కె. మదర్‌థెరిస్సా సేవాసంస్థ. ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం జిల్లా బొబ్బిలి మండలం పెంట గ్రామానికి చెందిన డాక్టర్ బి.రామకృష్ణ 2007 లో ఈ సేవాసంస్థను ప్రారంభించారు. సత్యంకల్పంతో ప్రారంభించిన ఈ సంస్థ విత్తనం నుంచి మహావట వృక్షంలా ఎదిగి ఎందరికో సేవలందిస్తోంది. తల్లిదండ్రులు బొంగురాములమ్మ, సింహాచలం అతిసామాన్య కుటుంబీకులు. అయినా తమ కుమారునికి ఉదాత్తమైన ఆశయాలనే ఉగ్గుపాలుగా పోసి తీర్చిదిద్దారు. కన్నతల్లి తన కళ్లెదుటే కడుపేదరికంలో అనారోగ్యంతో కుమిలిపోతూ వైద్యం సరిగా అందక కన్నుమూయడం రామకృష్ణ తట్టుకోలేకపోయారు. తనకు ఇష్టమైన క్రికెట్ క్రీడను పక్కనపెట్టి తల్లి ఆశయాలకు తగ్గట్టు వైద్యరంగాన్ని ఎంచుకున్నారు. డాక్టర్‌గా ముందుకు సాగారు. తన లక్ష్యాలకు రూపకల్పనగా కేవలం ఐదుగురి సహాయ సహకారాలతో ఆర్.కె.మదర్‌థెరిస్సా సంస్థను ప్రారంభించారు. రోజురోజుకూ ఈ సంస్థ పెరిగి పెద్దదై ఎందరో అనాథలను అక్కున చేర్చుకుంది. 'ఆయుష్మాన్‌భవ' అంటూ వైద్య సహాయం అందిస్తోంది. పక్షపాతం, మధుమేహం గుండెజబ్బులు, మూత్రపిండాల వైఫల్యం, కేన్సర్ వంటివ్యాధిగ్రస్తులకు కేవలం నామమాత్రపు ఛార్జీతో చికిత్స చేస్తోంది. రోజూ వారికి పరీక్షలు జరపడమే కాక, మరో అమ్మలా సేవలందిస్తోంది. పౌష్టికాహారంతో పోషిస్తోంది. ఈ సేవలు నచ్చి, సినీ నటులు అక్కినేని నాగేశ్వరరావు దంపతులు, రావుగోపాలరావు దంపతులు, రేణుకాచౌదరి వంటి రాజకీయ నేతలే కాదు వారి కుటుంబీకులు కూడా ఈ సేవా సంస్థలో వైద్యసేవలు పొంది ప్రశాంతత చెందడం చెప్పుకోదగిన విశేషం. రామకృష్ణ రోగులను, పేదలను ఎలా ఆదరిస్తారో సిబ్బందిని కూడా పెద్దన్నలా



ఆదుకోవడం, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకోవడం మరువరానిది. తన సంస్థకు చెందిన ఇద్దరు నర్సులు ఒకేరోజు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా రామకృష్ణ హృదయం అల్లాడిపోయింది. ఆ ఇద్దరి నర్సుల్లో ఒకరైన అన్నపూర్ణకు 13 శస్త్ర చికిత్సలు చేస్తేకానీ ఆమె బయటపడలేదు. ఈ శస్త్రచికిత్సలకు అయిన ఖర్చంతా రామకృష్ణే భరించారు. మరో నర్సు తులసికి కాలు విరిగిపోగా ఆమెకు కూడా ఉచితంగా వైద్యం అందించారు. ఈ ఇద్దరికి దాదాపు రూ.25 లక్షలు డాక్టర్ రామకృష్ణ స్వయంగా భరించారు. కాలువిరిగిన అన్నపూర్ణ సంవత్సరం వరకు నడవలేదని సీనియర్ డాక్టర్లు సూచించారు. అయినా కృషితో నాస్తి దుర్భిక్షం అన్నట్టు రోజూ సంస్థ సిబ్బంది 8 గంటల పాటు డ్రస్సింగ్ వంటి సపరిచర్యలు సమష్టిగా అందించటంతో అన్నపూర్ణ తిరిగి యథాతథ స్థితికి కోలుకుని చకచకా నాలుగు నెలల్లోనే నడవగలిగింది. మరో అమ్మాయి రెండు నెలల్లోనే నడవగలిగింది. ఇటీవల సికింద్రాబాద్‌లో గుర్తు తెలియని అనాథ వృద్ధురాలు అపస్మారక స్థితిలో నేలపై పడిఉండగా రామకృష్ణ తక్షణం ఆమెను తన సేవాసంస్థలో చేర్చుకుని ఉచితంగా వైద్యం అందిస్తుండటం విశేషం. ఉచితంగా ఈ విధంగా వైద్యసేవ అందిస్తున్నారు కదా? మీ ఆదాయం చాలా వరకు ఇలా ఖర్చుపెడితే మీకంటూ ఏమి మిగులుతుంది? అన్న ప్రశ్నకు రామకృష్ణ చిరునవ్వే సమాధానం అయింది. సేవ చేయడంలో ఉన్న ఆనందం సంపాదించి దాచుకోవడంలో ఉండదన్న భావం అతని కళ్లల్లో మెరిసిందాఇ. రామకృష్ణ సతీమణి కూడా భర్త ఆదర్శాలకు అనుగుణంగా ముందుకు సాగే ఆదర్శ మహిళ.

**2014లో మాతృనికేతనం ఆవిర్భావం.**

వైద్యసేవలకు పరాకాష్ట 2014లో మాతృనికేతన్ అనే సంస్థను నెలకొల్పారు. డాక్టర్ రామకృష్ణ నిరుపేద వృద్ధులకు నీడనివ్వడంతో పాటు తగిన వైద్యం అందించి వారి బాగోగులను సంరక్షించడమే మాతృనికేతన్ లక్ష్యం. అందరూ అంటరానివారిలో చూసే ఎయిడ్స్ రోగులకు ఆశ్రయం కల్పించడం ఆదాత్తమైన పరమార్థం. జీవితం ఇకసిర అని కుంగిపోయే ఎయిడ్స్ రోగులకు గుండెనిబ్బరం పెంచి పదికాలాల పాటు వారు క్షేమంగా ఉండటానికే ఈ ప్రయత్నం. ఈ సేవలకు గుర్తింపుగా 2013లో ఉత్తమసేవా అవార్డు రామకృష్ణకు లభించింది. భాగ్యనగరంలో దాదాపు 100 వృద్ధాశ్రమాలున్నాయి. ఇవి ఎంతవరకు సేవలందిస్తున్నాయో పరిశీలించాల్సిందే. కీనీ ఈ సేవా సంస్థను గమనిస్తే మానవసేవే మాధవసేవ అన్న మహాత్ముని బోధనలు గుర్తుకురాక తప్పవు. ఇంతవరకు ఇక్కడ 10వేల మందికి సేవలందగా, ప్రస్తుతం 500 మంది వరకు ఆశ్రమ సేవలను అందుకొంటుండటం విశేషం. దీనికి తోడు అవగాహన కార్యక్రమాలను వీరు అందిస్తున్నారు. అందుకే రామకృష్ణకు తమ వంతుగా ఆర్థికసాయం అందించడానికి దాతలు వెనుకాడటం లేదు. సికింద్రాబాద్‌లోని ఖార్ఖానా ప్రాంతంలో జనక్‌పురి కాలనీలో ఎబిఎం ప్లాజాలో ఈ సేవాసంస్థ అలరాలుతోంది. ఈ దాతృత్వంలో మనవంతు పాలుపంచుకోడానికి ఫోన్ నెం.9959932323 ద్వారా సంప్రదించవచ్చు. మహాత్ముల ఆశయాల బాటలో ముందుకు సాగడానికి ఇంతకన్నా చక్కని అవకాశం ఇంకేమిఉంటుంది.

# తల్లిదండ్రులను గౌరవించాలి

- సైబరాబాద్ సీపీ వీసీ.సజ్జనార్



**వృద్ధురాలికి ఆహారం అందజేస్తున్న సీపీ సజ్జనార్**

రసూల్‌పురా: తల్లిదండ్రులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని సైబరాబాద్ సీపీ వీసీ.సజ్జనార్ పేర్కొన్నారు. కార్ఖాన పీఎస్ పరిధిలోని జనక్‌పురి కాలనీలో ఉన్న ఆర్‌కే మదర్ థెరిస్సా వృద్ధుల సంక్షేమ వసతి గృహంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సజ్జనార్ పాల్గొని జాతీయ పతాకం ఎగురవేశారు. అనంతరం వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులను కలసి ఆహారాన్ని అందించారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులను వృద్ధాశ్రమంలో వదిలేయడం బాధాకరమన్నారు.ఆశ్రమ నిర్వాహకులు డా. రామకృష్ణను అభినందించారు. సీఐ మధుకర్‌స్వామి, ఎస్‌ఐలు సందీప్‌రెడ్డి, అవినాష్, వసతిగృహం మేనేజర్ నాగభూషణం, డా.చాత్రీ, డా. ప్రమోద్, డా. ఆనంద్, నరేష్, కృష్ణ చౌదరి, లయన్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

సాక్షి
మీరు వివాహ
మొదలగు అ

# పెద్దలను గౌరవించడం మన సంప్రదాయం

- చిన్న, పెద్ద అందరూ కలిస్తే సమాజం నిర్మాణం
- వయోవృద్ధులకు సమస్యలుంటే డయల్ 100కు ఫోన్ చేయాలి

– నగర కమిషనర్ అంజనీకుమార్



మదర్ థెరి స్సా సర్వీసు కేర్ సెంటర్ అధినేత డా. రామకృష్ణను సన్మానిస్తున్న దృశ్యం

**మన తెలంగాణ/ సిటీబ్యూరో:** ప్రజలు, పోలీసులు పరస్పర భాగస్వామ్యంతో సమాజం పురోగమిస్తుందని నగర పోలీసు కమిషనర్ అంజనీకుమార్ పేర్కొన్నారు. బుధవారం రవీంద్రభారతిలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ ప్రతి పౌరునిలో ఒక పోలీసు ఉంటారని అదే విధంగా ప్రతి పోలీసు ఒక పౌరుడేనన్నారు. సమాజం పురోగమించాలంటే ప్రజలు పోలీసులు మమైకమై శాంతిభద్రతలను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని, మారుతున్న ఆధునికతతో మానవ విలువలు కూడా మారుతూ వస్తున్నాయని,ఎన్ని మార్పులు వచ్చిన పెద్దలను గౌరవించడం మన సాంప్రదాయమన్నారు. సమాజమంటే కేవలం కొద్దిమందే కాదని, చిన్న పెద్ద అందరూ కలిస్తేనే సమాజం నిర్మాణం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. సమాజం పురోగమించడంకంటే కేవలం ఆర్థిక సూచి పెరగడమే కాదని, ఇతరుల పట్ల సానుకూల స్వభావం ఉండాలన్నారు. వయోవృద్ధులు కాని ఇంకెవరైనా కాని ఏదైనా సమస్య ఎదురైతే వారు వెంటనే డయల్ 100కు ఫోన్ చేస్తే పోలీసు బృందం వెంటనే రంగంలోకి దిగి తగు చర్యలు తీసుకుంటుందన్నారు. మారుతున్న సమాజంతో పాటు విలువలు మారుతున్నాయని తప్పుచేసి వ్యక్తిని శిక్షించడం కన్నా వారి స్వభావంలో మార్పు తేవడం నేటి లక్ష్యమయ్యిందన్నారు. పోలీసులు వయోవృద్ధుల పట్ల ఎలా ప్రవర్తించాలనే విషయంలో శిక్షణ తరగతులు ఇస్తామని చెప్పారు. దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ సహాయ సంచాలకులు పుష్పలత ప్రసంగిస్తూ వయోవృద్ధులు నిరాదరణకు గురైతున్నారని, గుర్తించిన ప్రభుత్వం వారికి కావాల్సిన సహాయ సహాకారాలు అందించేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. అంతేగాకుండా అంతర్జాతీయ స్థాయిలో అక్టోబర్ 30న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం జరుపుతున్నామన్నారు. నిరాదరణకు గురై సమస్యలు ఎదుర్కొంటున్న వయోవృద్ధులు తమకు ఫిర్యాదు చేసినట్లయితే వారికి మెయింటెనెన్స్‌తో పాటు వైద్య సౌకర్యాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం ఇప్పటికే వయోవృద్ధుల కోసం ఆసరా ఫించను అందిస్తుందని గుర్తు చేశారు. అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో కృషి చేసిన పెద్దలకు విశిష్ట పురస్కారాలు అందజేశారు. ఈసందర్భంగా వివిధ ప్రాంతాలకు చెందిన వృద్ధుల సంఘాలకు చెందిన సభ్యులు సాంస్కతిక కార్యక్రమాల్లో పాల్గొన్ని ఆహూతులను అలరించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఆర్డిఓ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా సంక్షేమాధికారి ఝాన్సీలక్ష్మి బాయి, మెడికల్ అధికారి నిర్మలా ప్రభావతి, సీనియర్ సిటిజన్ కమిటీ సభ్యులు శివశంకర్ తివారీ, నర్సింహ్మగౌడ్ పాల్గొన్నారు.

## మదర్ థెరిస్సా కేర్ సెంటర్ అధినేతకు సన్మానం

వివిధ రంగాల్లో సేవలందించిన ప్రముఖులను ఎంతో ఘనంగా సన్మానించారు.అందులో భాగంగా మదర్ థెరిస్సా సర్వీసు కేర్ సెంటర్ అధినేత డా. రామకృష్ణను కమీషన్ అంజనీకుమార్ సన్మానించి ఆయన చేసిన సేవలను ప్రసించారు. నేటి యువతను ఆయనను ఆదర్శంగా తీసుకుని, సమాజ కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని సూచించారు.

సమ్‌థింగ్ స్పెషల్

# వృద్ధుల కోసం కమిషనర్

- అనాథాశ్రమాన్ని సందర్శించిన సీపీ సజ్జనార్
- అక్కడి వారికి అల్పాహారం

హైదరాబాద్ సిటీ, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): పిల్లలు పెద్దయిన తర్వాత తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయవద్దని, తల్లిదండ్రులు ప్రత్యక్ష దైవాలని సైబరాబాద్ సీపీ సజ్జనార్ అన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సీపీ కుటుంబసభ్యులతో కలిసి కార్ఖానా పరిధి జనక్‌పురి కాలనీలోని ఆర్.కె.ఎస్. మదర్‌థెరిస్సా ఫౌండేషన్ వృద్ధాశ్రమాన్ని సందర్శించారు. అక్కడ ఆశ్రయం పొందుతున్న సీనియర్ సిటిజన్లతో సీపీ సతీమణి అనుపమ, కుమార్తెలు అధితి, నియతతి, సీపీ సోదరుడి పిల్లలు సమర్త్, సమృధ్‌లు సంతోషంగా గడిపారు. వారికి అల్పాహారం తినిపించడంతో



వృద్ధురాలికి అల్పాహారం అందజేస్తున్న సీపీ, కుటుంబ సభ్యులు

పాటు, కేక్ కట్ చేయించి వారి కళ్లలో ఆనందాన్ని నింపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పిల్లలు తల్లిదండ్రుల ఆలనాపాలనా చూడాలన్నారు. తల్లిదండ్రుల ఆశీర్వాదం ఉంటేనే ఉన్నత శిఖరాలను అధిరోహించే అవకాశం ఉంటుందన్నారు. వారిని నిర్లక్ష్యం చేసి అనాథలుగా చేయొద్దన్నారు. ఫౌండేషన్ ఏర్పాటు చేసి ఎంతో మంది వృద్ధులకు సేవ చేయడంతో పాటు, వైద్యసేవలు అందిస్తున్న డాక్టర్ రామకృష్ణను అభినందించారు. ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి తనవంతుగా సమాజసేవ చేయాలన్నారు. వృద్ధాశ్రమ నిర్వాహకులు డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ తన తల్లి రాములమ్మ సరైన సమయంలో వైద్యం అందక చనిపోయారని, అలాంటి పరిస్థితి మరెవవరికీ రావొద్దని 12 ఏళ్ల క్రితం ఆశ్రమాన్ని ఏర్పాటు చేశానన్నారు. సీపీ సజ్జనార్ కుటుంబానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# మానవసేవయే మాధవసేవ

మనతెలంగాణ/కంటోన్మెంట్: మానవసేవయే మాధవసేవ అని కార్ఖానా ఇన్స్పెక్టర్ పి.మధుకర్స్వామి అ న్నారు. బుధవారం కార్ఖానా పోలీస్‌స్టేషన్ పరిధిలోని మదర్‌తెరిస్సా వృద్ధాశ్రమంలోని సుమారు 11 మంది వృ ద్ధులకు ఆయన ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేసారు. ఆశ్రమంలో ఉంటున్న వృద్ధులకు గతంలో ఉచితంగా నేత్ర పరీక్షలు నిర్వహించారు. పరీక్షలు నిర్వహించిన అనంతరం అవసరమున్న వారికి కార్ఖానా పోలీస్ స్టేషన్ సిబ్బంది డిఐ నేతాజీ , ఎస్సైల్ సందీప్‌రెడ్డిలతో కలిసి వృద్ధులకు కంటి అద్దాలను పంపిణీ చేసారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. మానవసేవయే మాధవసేవ అని సమాజంలో ఉన్న ప్రతి మానవుడు తోటి మానవుడికి సేవను చేయాలని, సేవ చేసే అదృష్టం అందరికి ఉండదని, అలాంటి సేవచేసే అవకాశం దొరకటం మన అదృష్టంగా భావించాలని అన్నారు. విధి నిర్వహణతో పాటు సమాజసేవ చేయటం తనకు సంతోషాన్నిస్తుందని అన్నారు.



మదర్ థెరిస్సా ఆశ్రమంలో వృద్ధులతో కార్ఖానా ఇన్స్పెక్టర్ పి.మధుకర్స్వామి తదితరులు

# వృద్ధాశ్రమాలు లేని సమాజాన్ని నిర్మించాలి

## • ఆర్‌కేఎస్ మదర్ థెరిస్సా ఫౌండేషన్, రామకృష్ణ సేవలు అభినందనీయం: సజ్జనార్




**హైదరాబాద్, ఆంధ్రప్రభ :** నూతన ఆంగ్ల సంవత్సరం 2021 సందర్భంగా కార్ఖానా జనక్‌పూరి కాలనీ ఏబీఎం ప్లాజాలోని ఆర్‌కేఎస్ మదర్ థెరిస్సా ఫౌండేషన్ వృద్ధాశ్రమానికి సైబరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్, ఆయన సతీమణి అనుప, కుమార్తెలు అతిథి, నియతి, తమ్ముడి పిల్లలు చిన్నారులు సమర్ధ్, సమృధ్‌తో కలిసి శుక్రవారం వృద్ధాశ్రమంలో వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసి, వారికి అల్పాహారం తినిపించి వారిలో వెలుగుని నింపారు. ముందుగా అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి సంతోషాన్ని పంచారు. ఈ సందర్భగా సజ్జనార్ మాట్లాడుతూ, నూతన సంవత్సరం సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి ఆర్‌కేఎస్ మదర్ థెరిస్సా ఫౌండేషన్‌ని సందర్శించడం సంతోషంగా ఉందన్నారు. తల్లిదండ్రులు కంటికి కనిపించే ప్రత్యక్షదైవాలన్నారు. పిల్లలు వారి తల్లిదండ్రులని నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. మనం ఏ స్థాయిలో ఉన్నా వారి బాగోగులను చూసుకోవాల్సిన బాధ్యత పిల్లలదేనన్నారు. తల్లిదండ్రులు సంతోషంగా ఉంటేనే వారి ఆశీస్సులతో జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోగలమన్నారు. వృద్ధుల ఆశ్రమం కోసం, వారి వైద్య సాయానికి ఇంత మంచి మెడికల్ హోం సెంటర్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. అదే సమయంలో వృద్ధాశ్రమాల అవసరం లేని సమాజాన్ని నిర్మించాలన్నారు. సమాజం కోసం రామకృష్ణ చేస్తున్న సేవకు సజ్జనార్ అభినందించారు. సైదరాబాద్ పోలీసుల తరపున ఫౌండేషన్‌కు ఏదైనా సాయం కావాలన్నా చేసేందుకు సిద్ధమన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ, పోలీస్ వృత్తిపరంగా నిత్యం బిజీగా ఉన్నప్పటికీ సిటిజన్ల కళ్లలో ఆనందాన్ని నింపేందుకు కుటుంబ సమేతంగా విచ్చేసిన సజ్జనార్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



# మదర్ థెరిస్సా ఫౌండేషన్ సేవలు అమోఘం

**నవతెలంగాణ-బేగంపేట్**

సికింద్రాబాద్‌లోని దాదాపు 50 మంది నిరుపేద రోగులు ఉచితంగా ఆశ్రయం అందిస్తున్న ఆర్కే మదర్ థెరిస్సా ఫౌండేషన్ సేవలు అమోఘం అని తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ జస్టిస్ చంద్రయ్య అన్నారు. మంగళవారం ఆయన ఫౌండేషన్‌ను సందర్శించారు. హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయిన అనంతరం ఇక్కడ కోలుకుంటారు. కోవిడ్ సమయంలో, గాంధీ హాస్పిటల్ రోగులతో నిండిపోయినప్పుడు, ఈ ఫౌండేషన్ రోగులకు చికిత్స చేసినట్టు తెలిపింది. డాక్టర్ రామకృష్ణ, ఆయన భార్య ఇద్దరూ వృత్తిరీత్యా వైద్యులేననీ, డాక్టర్ రామకృష్ణ చిన్నతనంలోనే నిస్సహాయ స్థితిలో తల్లి చనిపోయిందనీ, ఏమీ చేయలేక డాక్టర్ అయ్యాక భార్యతో కలిసి ఈ ఫౌండేషన్‌ను ప్రారంభించారన్నారు. జస్టిస్ చంద్రయ్య ప్రతి రోగికి పండ్లు అందించి కలిశారు. హైజెనిక్ వాతావరణంలో ప్రతి వ్యక్తి చాలా జాగ్రత్తగా ఉంటారని ఆయన గమనించారు. ముగింపులో జస్టిస్ చంద్రయ్య నిర్వాహకులను శాలువాతో సత్కరించి, ఆయన సిబ్బందిని అభినందించారు. నెలకు దాదాపు రూ.5-6 లక్షల వరకు ఖర్చు అవుతుందనీ, రోగులకు సేవలందించేందుకు ఇప్పటికే తన ఆస్తులను అమ్మేశాననీ, ఈ కేంద్రాన్ని మరింతగా నడపాలంటే నిధుల అవసరం చాలా ఉందని నిర్వాహకులు తెలిపారు.

**IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE SANGAREDDY DISTRICT, AT : SANGAREDDY**

# సమాజ సేవ హర్షనీయం



కార్యక్రమంలో పాల్గొన్న బోర్డు సీఈఓ

నవతెలంగాణ-కంటోన్మెంట్

సమాజ సేవ చేయడం హర్షించదగ్గ విషయమని కంటోన్మెంట్ బోర్డు సీఈఓ చంద్రశేఖర్‌రావు అన్నారు. కార్ఖానాలోని జానకిపురి కాలనీలో రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్కె మథర్ థెరిస్సా ఫౌండేషన్ 10వ వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఫౌండేషన్ చేస్తున్న సామాజిక పనులను అభినందించారు. వృద్ధులకు సాయం అందించేలా ఫౌండేషన్ చేస్తున్న కార్యక్రమాలను కొనియాడారు. పదేండ్లుగా అనాధ వృద్ధులకు, భోజన, వైద్య సదుపాయం అందించడం గొప్ప విషయమన్నారు. అనంతరం పదేండ్లుగా ఎంతో మంది సీనియర్ సిటిజన్స్‌కు ఫౌండేషన్ ఆశ్రయం కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ పరుశరాం, ఫౌండేషన్ ఎల్‌టీడీ కంపెనీ జీఎం కాశిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




ఆన్‌లైన్ బ్లడ్ డోనేషన్ వ్యవస్థాపకుడు కొంగల్ల నవీన్‌ను అభినందిస్తున్న మంత్రులు మహమూద్ అలీ, ఈటల రాజేందర్

# వృద్ధులపై ప్రేమాభిమానాలు చూపాలి

కంటోన్మెంట్, అక్టోబర్ 16 (నమస్తే తెలంగాణ) : సీనియర్ సిటిజన్లను గౌరవించాలని కార్ఖానా ఇన్‌స్పెక్టర్ మధుకర్‌స్వామి అన్నారు. బుధవారం కార్ఖానాలోని జనక్‌పూరికాలనీ ఏబీఎం ప్లాజాలో మదర్ థెరిస్సా వృద్ధాశ్రమంలో సీనియర్ సిటిజన్లకు ఉచితంగా కండ్ల అద్దాలను పంపిణీ చేశారు. గతంలో కార్ఖానా పోలీస్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ.. తల్లిదండ్రులను తమ పిల్లలను చాలా ప్రేమగా,జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ నేతాజీ, ఎస్సై సందీప్‌రెడ్డి, పోలీస్‌స్టేషన్ సిబ్బంది, అశ్రమ నిర్వహకులు పాల్గొన్నారు.



కండ్ల అద్దాల పంపిణీలో పాల్గొన్న ఇన్‌స్పెక్టర్ మధుకర్‌స్వామి

# వృద్ధాశ్రమాలు లేని సమాజం కావాలి



మన తెలంగాణ/సిటీబ్యూరో: వృద్ధాశ్రమాలు లేని సమాజం కావాలని, తల్లిదండ్రులు కంటికి కనిపించే ప్రత్యక్ష దైవాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ విసి సజ్జనార్ అన్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ విసి సజ్జనార్ తన కుటుంబంతో కలిసి కార్ఖానాలోని జనక్‌పూరిలోని ఆర్‌కెఎస్ మదర్‌థెరిస్సా ఫౌండేషన్‌లో నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో సజ్జనార్ కుమార్తెలు అధితి, నియతి, సిపి సోదరుడి కుమారులు సమర్థ్, సమృద్ధ్ పాల్గొన్నారు. వృద్ధాశ్రమంలో సీనియర్ సిటిజన్స్‌తో కలిసి కేక్‌కట్ చేసి, వారికి అల్పాహారం తినిపించారు. ముందుగా వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

మనం ఏ స్థాయిలో ఉన్నా తల్లిదండ్రుల బాగోగులు చూసుకోవాల్సిన బాధ్యత పిల్లలపై ఉందని అన్నారు. తల్లిదండ్రులు సంతోషంగా ఉంటేనే వారి ఆశీస్సులతో జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోగలమన్నారు. రానున్న రోజుల్లో వృద్ధాశ్రమాలు లేని సమాజాన్ని, రాష్ట్రాన్ని, దేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని అన్నారు. ప్రతి ఒక్కరూ దేశ భద్రత, సురక్షత కోసం, అభివృద్ధి కోసం పునరంకితం కావాలన్నారు. సమాజ కోసం డాక్టర్ రామకృష్ణ చేస్తున్న సేవను అభినందించారు. డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ పోలీస్ వృత్తిపరంగా నిత్యం బిజీగా ఉన్నా సీనియర్ సిటీజన్ల కళ్లలో ఆనందాన్ని నింపేందుకు కు టుంబంతో సిపి సజ్జనార్ రావడం గొప్ప విషయమని అన్నారు. సరైన వైద్య సాయం సమయానికి అందకపోవడంతో తన తల్లి రాములమ్మ మృతి చెందారని తెలిపారు. తనలాంటి పరిస్థితి ఎవరికీ రావద్దని వృద్ధాశ్రమాన్ని స్థాపించామని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్లు చత్రి, ప్రమోద్, ఆనంద్, కృష్ణ చౌదరి, వలంటీర్లు పాల్గొన్నారు.


## PUBLIC NOTICE

The public at large is here informed that Mr.SANKU JAYAPRAKASH S/o. SANKU CHETTAIAH, R/o. H.No.8-7-9 Padmashalipuram, Near Hanum Temple, Kattedan,Rangared District. T.S. Have entered in Agreement of Sale Dt: 02-10-202 With to NAGARAM RAMAKRIS NA REDDY S/o.LATE SATY NARAYANA REDDY R/o. H.no. 8-102/1, Chikkadapalli Hyderaba District. T.s. In respect of the op plot mentioned in the schedul property has stated below any p son or persons have claiming have any legal title/right/ intere claim in the said property eith has owner or in any other capac in the scheduled property m lodge their objection with do mentary proof within (07) da from date of this publication of t notice with undersigned follow which my client shall proceed fi sale transaction of the schedu property and any claims therea will be considered as waived.

SCHEDULED PROPERTY

All that the Plot bearing Nos.75 & 77, in survey no. 47,48, & admeasuring 986.67 sq.yards equivalent 824.85 Sq.metr Situated at The Citizen Hous Society, Premavathipet, Rajendranag Rangareddy district Telanga State and bounded as follov North : Plot no's.25,26 & 27. So : 100'-0" Wide Road, East : p no.78. West : plot no.74.

**Sd/- K.Mahipal Red**
Advoc
Off:H.no. 6-9-84/43,Sridevicolo Shivarampally,Rajendranag R.R.Dist.Cell.no.94412316

# పేదరికం ఒక శాపం...

## ఆపై ప్రమాదం ఒక నరకం

హైదరాబాద్, (ప్రజాసాక్షి): పేదరికం ఒక శాపంగా భరిస్తూ బతుకును ఈడ్చుకుని వస్తున్న 19 ఏళ్ల అమ్మాయికి రోడ్డుప్రమాదం మరింత అశనిపాతం అయింది. ఇప్పుడు ఆ అమ్మాయి ప్రాణాలతో బతికి బయటపడ్డా తీవ్ర గాయాలు తప్పలేదు. ఒళ్లంతా ఛిద్రమై దిక్కుతోచక అల్లాడుతోంది. మార్చి 19వ తేదీ సాయంత్రం 4.30 గంటల ప్రాంతంలో బాలానగర్ కూడలిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో 19 ఏళ్ల అన్నపూర్ణ తీవ్రంగా గాయపడింది. వెన్నెముక భాగంలో తీవ్ర గాయాలు కావడంతో ఆమె కోమా లోకి వెళ్లింది. హైదరాబాద్ ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స నిర్వహిస్తున్నారు. ఆస్పత్రి ఖర్చులు అధికమవుతుండడంతో తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనలో పడ్డారు. ప్లాస్టిక్ సర్జరీ చేయాలంటే మొత్తం రూ. 10 లక్షలు ఖర్చవుతుందని తల్లిదండ్రులు దీనంగా తెలిపారు. ఆస్పత్రిలో ప్లాస్టిక్ సర్జరీ, కొలాస్ట్రమీ శస్త్రచికిత్సలు కొంతవరకు జరిగాయి. శస్త్రచికిత్స చేసి కుడిచేతికి రాడ్ అమర్చారు. దాదాపు 75 శాతం గాయాలు నయమైనా ఇంకా 25 శాతం గాయాలు మిగిలే ఉన్నాయి. మరో రెండు శస్త్రచికిత్సలు జరిగితేనేకానీ ఆమె యథాతథ స్థితికి రాలేదు. బేకులపల్లి మండలం లోని సింగ్యాతండాకు చెందిన హమాలీ భుక్యభీక్షం విజయలక్ష్మి లకు చెందిన నలుగురు కుమార్తెల్లో పెద్దకుమార్తె అయిన అన్నపూర్ణ బీఎస్సీ నర్సింగ్ పూర్తి చేసి హైదరాబాద్‌లోఓ వృద్ధాశ్రమంలో నర్సుగా పనిచేస్తోంది. ఆ అభాగ్యురాలిని అమ్మలా ఆదరించి ఆర్‌కె ఎస్ మదర్ థెరిస్సా సేవాసంస్థ ఆర్థికసాయంతో పాటు వైద్యసహాయం అందించింది. ఇంకా కావలసిన శస్త్రచికిత్సలకు, వైద్యసహాయానికి దాతలే ఆధారం కావలసి ఉంది. జగమంత కుటుంబంలో ఎవరో ఒకరు ఆదుకునేవారుంటారని, సహాయం అందిస్తారని ఎదురుచూస్తోంది అన్నపూర్ణ. ప్రస్తుతం ఆర్‌కెఎస్ మదర్‌థెరిస్సా సంస్థ నీడలో ఆశ్రయం పొందుతోంది. సికింద్రాబాద్ లోని కార్ఖానా ప్రాంతం సేవాసంస్థను 2007లో డాక్టర్ బి.రామకృష్ణ



### అమ్మ ఆశయం-ఆమె ఆశీర్వాదం

**ఈ నేపథ్యంలో ఆర్‌కేఎస్ మథర్ థెరిస్సా మెడికల్ కేర్ ఎట్ హెూమ్ ఆవరణలో వైద్య సహాయం పొందుతున్న అన్నపూర్ణను, సంస్థ నిర్వాహకులు డాక్టర్ బీ రామకృష్ణను 'ప్రజాసాక్షి' ప్రత్యేక ప్రతినిధి కలిసి సేవా కార్యక్రమాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణ ఇంటర్వ్యూలో సంస్థ లక్ష్యాలను వివరించారు.**

ప్రారంభించారు. మొదట్లో కేవలం అయిదుగురితో ప్రారంభమైన ఈ సంస్థ దాతల సహకారంతో చినుకు చినుకు కలిసి సింధువైనట్లు వైద్య సేవలను విస్తరింప చేసుకొంటూ ప్రత్యక్షంగా 500 మందికి, పరోక్షంగా 100 మందికి ఉపాధిని కల్పిస్తోంది.

**తీవ్రంగా గాయపడిన అన్నపూర్ణకు వైద్య సహాయం ఎంతవరకు చేయగలిగారు?**

సంస్థకున్న నిధుల పరిమితిని బట్టి తమ స్వయం ఆర్థిక సాయంతో అన్నపూర్ణకు వైద్యానికి కావలసిన ఖర్చులు భరించడమే కాక, వైద్యం అందించగలిగాం.

**ప్రస్తుతం అన్నపూర్ణ పూర్తిగా కోలుకున్నట్టేనా?**

లేదు. 75 శాతం గాయాలు మానినా ఇంకా 25 శాతం గాయాలు నయం కావాలి. దాతల సహకారం ప్రస్తుతం అవసరం. పేదరికంలో మగ్గుతున్న అన్నపూర్ణకు దాతలే దేవుళ్లు. ఈ సమయంలో ఆమెకు ఎంతవరకు ఎవరు సహాయం అందించినా ఆమెకు పునర్జీవితాన్ని అందించినవారవుతారు.

**ఈ విధంగా ఎందరిని ఆదుకున్నారు.**

తమ శక్తి మేరకు నిర్భాగ్యులను ఆదుకొంటున్నాం. తమ సేవా సంస్థలో ఆశ్రయం కల్పించడంతోపాటు వృద్ధులకు అండగా ఉంటున్నాం. కావలసిన వైద్య చికిత్సలు నిర్వహిసునాం.



అమ్మ నవమాసాలు నను మోసి పెంచి పెద్ద చేసిన అమ్మ అనారోగ్యంతో మంచానపడి నరకం అనుభవించి మరణించింది. ఈ సంఘటన నా గుండెల్ని పిండేసింది. సరైన వైద్య సౌకర్యం లేక అమ్మ ప్రాణాలు కోల్పోవడం ఇప్పటికీ నా కళ్ల ముందు మెదులుతోంది. ఇటువంటి విషాదం ఎవరికీ ఎదురు కాకూడదు. అందుకే అమ్మ ఆశయం మేరకు డాక్టర్‌నయ్యాను. మాది విజయనగరం జిల్లా బొబ్బిలి మండలం పెంట గ్రామం. చిన్న గ్రామంలో ఎలాంటి తగిన వైద్య సదుపాయాలు లేకపోవడం వల్లనే మా అమ్మ చనిపోయింది. అదే ఈ సేవా సంస్థ ప్రారంభానికి ప్రేరణ.

**ఎవరి సహాయంతో ఈ సంస్థను ప్రారంభించారు?**

నాన్న, ఆపైన నా క్రికెట్ గురువు ప్రభాకరరాజు... వీరి ప్రోత్సాహంతో 2007లో ఈ సంస్థ కేవలం అయిదుగురితో ప్రారంభించాం. స్నేహితులు జీ శంకర్, బీ లక్ష్మన్న తదితర ఉన్నతాధికారులు, సినీ, రాజకీయ, వ్యాపార రంగాల ప్రముఖుల ఆదరాభిమానాలు అందాయి.

**ప్రముఖులెవరికైనా వైద్య సహాయం అందించగలిగారా?**

ప్రముఖ సినీ నటుడు అక్కినేని నాగేశ్వరరావు భార్య అన్నపూర్ణమ్మ, సీసీ రెడ్డి, జగపతి సంస్థ రాజేంద్ర ప్రసాద్, రావుగోపాలరావు భార్య రేణుకా చౌదరి తల్లికి, ఎల్‌వీ ప్రసాద్, గ్రంధి మల్లికార్జునరావు తదితర ప్రముఖుల కుటుంబాలకు స్నేహపూర్వకంగా వైద్య సేవలు అందించే అవకాశం కలిగింది.

**ఇంకా మరేమైనా సంస్థలను ప్రారంభించారా?**

2014లో 'మాతృనికేతనం' అనే సేవా సంస్థను ప్రారంభించాం. పేదలకు, వృద్ధులకు వైద్య సేవలు అందించడమే ఈ సంస్థ ప్రధాన లక్ష్యం. వైద్య రంగంలో నాకు గురువైన డాక్టర్ డీబీ చేత్రి సహకారంతో ఎంతో మందికి వైద్య సేవ అందిస్తున్నాం. అయితే ఆర్థిక పరిమితి మేరకే ఇవన్నీ జరుగుతున్నాయి. దాతలు మరింత ఆర్థిక సహకారం అందిస్తే ఇంకా సేవలను మరెంతో మందికి అందించగలుగుతాం.

**తీవ్రంగా గాయపడిన అన్నపూర్ణకు సహాయపడే దాతలు మిమ్మల్ని ఎలా సంప్రదించాలి?**

సికింద్రాబాద్‌లోని కార్ఖానాలో జనక్‌పురి కాలనీలో మా సేవా సంస్థ ఉంది. ఏటీఎం ప్లాజా సాట్ నెంబర్ 38లో [illegible]

# నిస్వార్థ సేవకు నిజమైన ప్రతిరూపం

హైదరాబాద్,(ప్రజాసాక్షి):మహాత్మాగాంధీ సబర్మతి ఆశ్రమంలో అడుగుపెట్టేవారికి ఎదురుగా ఒక 'సందేశం' కనిపిస్తుంది. "జోకుచ్ కహనా హైతో హోకేసే కహెూ" హిందీలో ఉండే ఈ సందేశం సారాంశం. "ఏదైనా చెప్పాలనుకుంటే చేసి చూపించు" అని దీని అర్థం. ఇటువంటి పద్ధతిలోనే మదర్‌థెరిస్సా "ప్రారంభించే పెదవులు కన్నా సేవించే చేతులు మిన్న" అని సూచిస్తుండేవారు. "మానవసేవే మాధవసేవ" అన్నది గాంధీతో జీవిత సంకల్పం. మానవ సేవ కోసమే జీవితాన్ని త్యాగం చేసిన గాంధీజీ, మదర్‌థెరిస్సా వంటి మహానీయులు ఆదర్శాలను పుణికిపుచ్చుకుని అనాథలకు, వృద్ధులకు ఆధారంగా నిలిచి అహర్నిశలూ శ్రమిస్తోంది. "ఆర్.కె.మదర్ థెరిస్సా" సేవా సంస్థ, ఈ సంస్థను డాక్టర్ బి.రామకృష్ణ 2007లో స్థాపించారు. ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం జిల్లా బొబ్బిలి మండలం పెంట గ్రామానికి చెందిన రామకృష్ణ తల్లిదండ్రులు బొంగు రాములమ్మ, సింహాచలం, వీరి కుటుంబం ఆగర్భ శ్రీమంతులు కాదు. కడుపేదవారు అయినా ఉదాత్తమైన ఆశయాలను తమ కుమారునికి పంచి పెంచారు. పేదరికంతోపాటు అనారోగ్యంతో, వైద్య సహాయ లోపంతో తల్లి మరణించడం రామకృష్ణ హృదయాన్ని కుంగదీసింది. చిన్నప్పటి నుంచి తనకు ఇష్టమైన క్రీడారంగాన్ని పక్కన పెట్టి తల్లి కోరిక ప్రకారం వైద్య రంగాన్ని ఎంచుకున్నారు. క్రికెట్‌లో మంచి క్రీడాకారునిగా రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందినప్పటికీ సేవా ధర్మానికే అంకితయ్యారు. ఆర్.కె.మదర్ థెరిస్సా సంస్థ మొదట్లో కేవలం ఐదుగురితోనే ప్రారంభమై వటవృక్షంలా నేడు శాఖోపశాఖలుగా విస్తరించింది. ఉచితంగా వేల మందికి వైద్య సహాయం అందిస్తోంది. పక్షవాతం, మధుమేహం, గుండెజబ్బులు, మూత్రపిండాల వైఫల్యం, కేన్సర్ తదితర వ్యాధులతో బాధపడే రోగులకు నామమాత్రపు ఛార్జీతో వైద్యం చేస్తున్నారు. ప్రతిరోజూ హెల్త్ చెకప్, కౌన్సిలింగ్ చేయడమేకాక, పౌష్టికాహారాన్ని అందిస్తున్నారు. ప్రముఖ సినీ నటులు అక్కినేని నాగేశ్వరరావు దంపతులు రావుగోపాలరావు, దంపతులు, వారి కుటుంబీకులు, రేణుకాచౌదరి వంటి రాజకీయ నేతలు, భట్టాచారి, రమణమూర్తి, సంజయ్‌జాజు, పూనం మాలకొండయ్య వంటి అధికారులు రామకృష్ణ సేవలందుకున్నవారితో ఉన్నారు. అంతేకాదు తన సంస్థలో పని చేస్తున్న ఉద్యోగులను అక్కున చేర్చుకుని అన్ని విధాలా ఆదుకుంటున్నారు. తన సంస్థకు చెందిన ఇద్దరు నర్సులు ఒకరోజు రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. వారిలో నర్సు అన్నపూర్ణ తీవ్రంగా గాయపడగా 13 శస్త్ర చికిత్సలు ఉచితంగా నిర్వహించి జీవితాన్ని నిలబెట్టారు. మరో అమ్మాయి తులసికి కాలు విరిగింది. ఈ ఇద్దరికీ శస్త్ర చికిత్సలు నిర్వహించి వైద్యం అందించడానికి దాదాపు 25 లక్షలు స్వయంగా ఖర్చు పెట్టారు. కాలువిగిరిన అన్నపూర్ణ ఒక సంవత్సరం వరకు నడపలేదని సీనియర్లు డాక్టర్లు నిర్ధారించినప్పటికీ ప్రతి రోజూ 8 గంటలసేపు సంస్థ సిబ్బంది సమష్టిగా డ్రసింగ్ వంటి వైద్య పరిచర్యలు చేయడంతో 4 నెలల వ్యవధిలోనే ఆమె నడవగలిగింది. మరో అమ్మాయి 2నెల్లోనే నడిచేలా వైద్య సేవలందించారు. ఈనెల 8వ తేదీన సికింద్రాబాద్‌లో గుర్తు తెలియని వృద్ధురాలు అపస్మారక స్థితిలో పడి ఉండగా వెంటనే ఆమెను తమ సంస్థలో చేర్చుకుని ఉచితంగా వైద్యం అందిస్తున్నారు. ఎవరి ఆదరణకు నోచుకోక పండుటాకులా గడుపుతున్న వృద్ధులకు సేవలందించడం కన్నా ఆనందం ఇంకేమిటి? అని చెబుతుంటారు డాక్టర్ రామకృష్ణ. సతీమణి భాగ్య కూడా భర్త అడుగుజాడల్లో నడుస్తూ ఆదర్శ మహిళగా సేవలందిస్తున్నారు.



సేవలందుతున్న వయో వృద్ధులతో డా॥ రామకృష్ణ

మాతృనికేతనం: వైద్య సేవలకే పరిమితం కాకుండా 2014లో మాతృనికేతన అనే సంస్థను స్థాపించి నిరుపేద వృద్ధులకు అండగా నిలబడి సేవ చేస్తున్నారు. సమాజం చిన్న చూపు చూసే ఎయిడ్స్ రోగులకు ఆశ్రయం కల్పించి మనో నిబ్బరం పెంచుతున్నారు. అయితే ఇంత ముమ్మరంగా వైద్య సేవలు, వృద్ధుల సేవలు నిర్వహించడానికి దాతల ఆర్థిక తోడ్పాటు ఉంటే మరింత ముందుకు వెళ్లగలమని డాక్టర్ రామకృష్ణ తన అభిప్రాయాన్ని వెల్లడించారు. వీరు చేస్తున్న సేవలకు గుర్తింపుగా 2013లో ఉత్తమ సేవా అవార్డు లభించింది. నగరంలో దాదాపు 100 వృద్ధాశ్రమాలున్నా, ఈ సేవా సంస్థ వాటన్నిటిలో విశిష్టమైనదిగా ప్రఖ్యాతి వహించింది. ఇంతవరకు 10వేల మందికి సేవలందించగా ప్రస్తుతం 500 మంది ఈ ఆశ్రమం సేవలను పొందుతుండడం విశేషం.

అవగాహన కార్యక్రమాలు: గత ఆరు నెలల నుంచి నగరంలోని అన్ని పార్కుల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉచితంగా వైద్యం అందిస్తున్నారు. ఇంతలా అంకిత భావంతో సేవలందిస్తున్న ఈ సంస్థకు దాతలు ఆర్థిక సహాయం అందించడానికి డాక్టర్ రామకృష్ణతో సంప్రదించడానికి ఆసక్తి చూపుతున్నారు. సికింద్రాబాద్ లోని ఖార్ఖానా ప్రాంతంలో జనక్‌పురి కాలనీలో ఎబిఎం ప్లాజాలో వీరి సేవా సంస్థ ఉంది. ఉచితంగా వైద్య సేవ అందుకోడానికి నిరుపేదలే కాదు దాతలు కూడా ఫోన్‌నెం. 9959932323 ద్వారా సంప్రదించవచ్చు. క్షణాల్లో మీకు వైద్య సహాయం ఉచితంగా లభిస్తుందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు.

# Covid scourge: Hyd's elderly shunned, left in old age homes

Moulika.KV@timesgroup.com

**Hyderabad:** Reeling under the second Covid-19 wave, the darker side of human nature is coming to the fore as an increasing number of elderly patients are being dumped and forgotten in old age homes across Hyderabad.

Many Homes are now receiving four to five cases a week against one or two in a month during the first wave.

"The current dire situation of Covid-19 has proved to be very difficult for most senior citizens in the city. In the last couple of months, we have seen quite a few cases where people dropped



A doctor checks an elderly patient at an old age home in Hyderabad

our facility as soon as they contracted Covid-19 and never returned to see them," said Dr Bongu Ramakrishna, who runs Mother Teresa Elder Care Centre at Karkhana.

bringing in senior citizens who are being abandoned after they contracted Covid-19," Ramakrishna, who has lots of inmates who cannot pay a rupee, said.

►Continued on P2

# మాతృనికేతనం..

(మొదటిపేజీ తరువాయి)

ఆర్థిక ఇబ్బందులతో సరైన వైద్య సదుపాయాలు లేక అనేక మంది పేదలు, వృద్ధులు, అవసానదశలో ఉన్న వాళ్లను నేటి సమాజంలో చాలా మంది చిన్నచూపుచూస్తుంటారు. వారికి దూరంగా వుంటారు. వారితో మాట్లాడేందుకు కూడా ఇష్టపడరు. కానీ అటువంటి వారికి మన రామకృష్ణ ఆప్తమిత్రుడు. వారిని అక్కున చేర్చుకుంటారు. వారి ఆలనాపాలన చూస్తారు. వారికి ఉచిత వైద్యసేవలందించి ఏ ఇబ్బందులు లేకుండా చేస్తారు. చిన్నప్పటి నుంచి తనను ఎంతో ప్రేమగా పెంచిన అమ్మ ఆర్థిక ఇబ్బందులతో, సరైన వైద్య సేవలందక ఏవిధమైన నరకం అనుభవించి మరణించిందో స్వయానా చూసి చలించిపోయారు రామకృష్ణ. నేటి సమాజంలో ఎంతో మంది ఈ రకమైన సమస్యలను ఎదుర్కొంటూనే వున్నారు. నిత్యం మనకళ్లకు కనిపిస్తూనే వుంటాయి. ఎందరో తన చుట్టూ ఉండటాన్ని గమనించారాయన. డాక్టర్లు అందుబాటులో లేక, ఉన్నా వారికి చెల్లించేందుకు డబ్బులు లేక, సేవలు చేసే నర్సులు దొరక్క ఎందరో వృద్ధులు, పేదలు రోగాలబారిన పడి అత్యంత దయనీయమైన స్థితిలో బతుకు వెళ్లదీస్తుంటారు. చిన్నచిన్న వైద్యసేవలు సకాలంలో అందిస్తే ఎంతో మంది పేదల జీవన ప్రమాణాన్ని పెంచవచ్చు. కానీ ఎవరు ముందుకు రాకపోవడంతో వేల మంది పేదలు అర్ధాంతరంగా తనువు చాలిస్తుంటారు. అందుకే రామకృష్ణ మహోన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారు. చిన్నప్పటి నుంచి తనకిష్టమైన క్రీడారంగాన్ని కూడా పక్కన పెట్టి పేదలకు వైద్యసేవలు చేయాలన్న లక్ష్యంతో వైద్యవృత్తిని ఎన్నుకున్నారు. విజయం నగరం జిల్లా బొబ్బిలి మండలం పెంట గ్రామానికి చెందిన బొంగు రాములమ్మ సింహాచలం కుమారుడైన రామకృష్ణ పేద కుటుంబం నుంచి వచ్చినా పలువురి సహకారంతో అనుకున్న లక్ష్యం వైపు అడుగులేశాడు. తన తల్లి మరణంతో ఆయనలో మరింత పట్టుదల పెరిగింది. క్రికెట్ క్రీడలో రాష్ట్రస్థాయిలో మంచి ఆటగాడిగా గుర్తింపు పొందినా 2007లో ఆర్కె మదర్ థెరిస్సా అనే సంస్థను స్థాపించారు. మొదట్లో ఐదుగురితోనే ప్రారంభమైన ఈసంస్థ క్రమేపీ అభివృద్ధి సాధించింది. వేల మందికి ఉచిత వైద్యసేవలందించారు.





పక్షపాతం, షుగర్, హార్ట్ ప్రాబ్లమ్స్, కిడ్నీ ఫెయిల్యూర్, కేన్సర్ వగైరా జబ్బుల వాళ్లకు కూడా నామమాత్రపు ఛార్జీతో వైద్యసేవలందిస్తున్నారు. రెగ్యులర్‌గా పేదలకు హెల్త్‌చెకప్, పౌష్టికాహారం, కౌన్సిలింగ్ అందిస్తారు.

మాతృనికేతనం...

వైద్యసేవలకే పరిమితం కాకుండా 2014లో మాతృనికేతనం సంస్థను ప్రారంభించారు. సికింద్రాబాద్‌లోని జనక్‌పురి కాలనీలో ఏర్పాటు చేసిన సంస్థ ద్వారా పేదలు, వృద్ధులను ఆదుకునేందుకు నడుంబిగించారు. వైద్యసేవలం దించడంతోపాటు వారి ఆలనాపాలనా చేపట్టారు. వృద్ధులతోపాటు సమాజం ఛీదరించుకుంటున్న ఎయిడ్స్ రోగులకు ఆశ్రయం కల్పిస్తున్నారు. ఎయిడ్స్ రోగి అంటేనే కుటుంబ సభ్యులు సైతం వారిని దూరం చేస్తున్నారు. దీన్ని వల్ల రోగుల్లో మనోస్థైర్యం దెబ్బతిని ఆత్మహత్యలు చేసుకుంటుంటారు. అటువంటి వారికి డాక్టర్ రామకృష్ణ ఆశ్రయం కల్పించడంతో పాటు వారిలో మనోధైర్యాన్ని నింపుతున్నారు. వారికి వైద్యసేవలతోపాటు ఆశ్రయం కల్పిస్తున్నారు. కొంత దాతల చేయూత అవసరమని, తద్వారా మరింత మందికి సేవా కార్యక్రమాలను విస్తరించవచ్చని డాక్టర్ రామకృష్ణ భావిస్తున్నారు.

అదేవిధంగా నగరంలోని పలువురి వి.ఐ.పి.లకు కూడా ఆయన వైద్యసేవలు అందిస్తున్నారు. ఎసీపీ పి.ఎస్.రావ్, ఎసీపీ వెంకటనర్సయ్య, ఎస్పీ ఉదయభాస్కర్‌రెడ్డి, లేబర్ కమీషనర్ మురళీకృష్ణ, సీనియర్ ఐపిఎస్ అధికారిణి పూనమ్ మాలకొండయ్య, ఐపిఎస్ సంజయ్‌జైన్, సినీ ప్రముఖులు వి.బి.రాజేంద్రప్రసాద్‌తోపాటు అక్కినేని అన్నపూర్ణ, అక్కినేని నాగేశ్వరరావుకు వైద్యసేవలందించారు. ఈయన సేవలకు 2013లో ఉత్తమ సేవా అవార్డు లభించింది.

# మాతృనికేతనం..

హైదరాబాద్-న్యూస్9

ఒక వైపు ఆర్థిక ఇబ్బందులు.. ఇంకోవైపు వైద్య సదుపాయాల కొరత.. ఈ రెండు ఆ తల్లి మరణానికి కారణమయ్యాయి. కన్నతల్లి మరణాన్ని కళ్లార చూసి తల్లడిల్లింది ఆ హృదయం. తన తల్లికొచ్చిన కష్టం మరేతల్లికి రాకూడదనుకున్నాడు. మహోన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాడు. పేద ప్రజలను ఆదుకోవాలన్న సంకల్పంతో ముందడుగేశాడు. చేతనైన సాయం చేస్తూ నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆయనే మన డాక్టర్ రామకృష్ణ.



# Old age homes face dearth of medical supplies, essentials

Moulika.KV@timesgroup.com

**Hyderabad:** Senior citizens in old age homes are the most affected by stringent lockdown rules as regular donors have been unable to help them. Most of the homes are running short of medicines and other essential supplies.

Speaking to **TOI**, Bongu Ramakrishna, of Mother Teresa Elder Care Centre in Karkhana, said, "We were not prepared for this lockdown. Every month, our expenses to run the old age home go up to ₹1.2 lakh. We did not face any shortage earlier because we used to get all the essential items such as diapers, gloves and funds to buy medicines from our donors."


Donors are unable to visit old age homes due to the lockdown

"After the lockdown was announced, the donors have been unable to visit our facility or send the essentials through someone. Our staff, due to the high risk of infection involved while working with senior citizens, have also stopped stepping outside the facility," said Ramakrishna.

Though police officers and civil service departments have come forward to provide food, old age homes are struggling to arrange for medicines and safety kits for the senior citizens.

Speaking about the difficulties, Krishna Reddy, of Amma Old Age Home in Malakpet, said, "This lockdown extension took us by surprise. We usually get help from donors, but the current situation has put a curb on it. We have a stock of groceries but there is shortage of medicines."

# నేటి యువతకు ప్లాస్మా దాతలు స్ఫూర్తి...



ప్లాస్మాదానం చేస్తున్న ఓ వ్యక్తి

సిటీబ్యూరో,నమస్తేతెలంగాణ: ప్లాస్మా యోధులు నేటి యువతరానికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు. ఇప్పటి వరకు 458 మంది కరోనాను జయించి ప్లాస్మా దానం చేశారు. వీరందరి ప్లాస్మా దానంతో మొత్తం 700మంది ఆరోగ్యంగా బయటపడ్డారు. ఆదివారం 23 మంది ప్లాస్మా దానం చేశారు. ప్లాస్మా యోధులను నిరంతరం చైతన్య పరుస్తున్న సైబరాబాద్ పోలీసులు, సొసైటీ ఫర్ సైబర్ సెక్యూరిటీ కౌన్సిల్‌కు భారీగా స్పందన లభిస్తుంది.కరోనా విజేతలు ప్లాస్మాదానానికి ముందుకు రావాలని సీపీ సజ్జనార్ పిలుపునిస్తున్నారు. ప్లాస్మా దానం కావాలన్నా....చేయాలన్నా వారు సైబరాబాద్ కొవిడ్ కంట్రోల్ -9490617440 రాచకొండ కొవిడ్ కంట్రోల్-9490617234ను సంప్రదించి వారి పేర్లను రిజిష్టర్ చేసుకోవాలని కోరుతున్నారు.

# ప్రాణాలు నిలుపుతున్న డాక్టర్ !

# నిస్వార్థ సేవకు నిలువెత్తు సాక్ష్యం !!

**ముసలోళ్లను ముట్టుకోవడానికి కూడా ఇష్టపడని వాళ్లు చాలామంది ఉన్నారు. అలా ఉంటారా? అని అనుకోవద్దు. కానీ, వాళ్ల ఆలన, పాలన చూసుకోవడం మాటతో చెప్పినంత ఈజీ ఏం కాదు. 'డబ్బే అన్నీ చూసుకుంటుంది అనేవాళ్లూ ఉంటారు. కానీ, వాళ్లను చూసుకోవడానికి డబ్బు ఒక్కటే చాలదు. ఓపిక, ప్రేమ, బాధ్యత ఈ మూడూ కావాలి. ఇవన్నీ ఉన్నాయి కాబట్టి పన్నెండు సంవత్సరాలుగా డాక్టర్ రామకృష్ణ మదర్ థెరిస్సా మెడికల్ సర్వీసెస్, ఎల్డర్ హోంలో రోగులకు, వృద్ధులకు షెల్టర్ ఇచ్చి వాళ్లకు సేవలు అందించగలుగుతున్నారు.**

మాది విజయనగరం జిల్లా బొబ్బిలి పక్కన చిన్న ఊరు. పేద వ్యవసాయ కుటుంబం. మా అమ్మకు 35 ఏళ్లు ఉన్నప్పుడు జ్వరం వచ్చింది. సమయానికి వైద్యం అందక జ్వరంలోనే బ్రెయిన్ ట్యూమర్ వచ్చి చనిపోయింది. అప్పుడు నాకు పదేళ్ళు. సమయానికి వైద్యం అందితే అమ్మ బ్రతికేది. అప్పుడే నేను అనుకున్నా మా అమ్మకు చెయ్యలేకపోయినా, జీవితంలో పదిమందికైనా సేవ చెయ్యాలని. ఆ ఇంటెన్షన్‌తోనే ఈ ఫీల్డ్‌లోకి వచ్చాను. 'బ్యాచ్‌లర్ ఆఫ్ ఫిజియోథెరపీ' పూర్తి చేశాను అని తన జర్నీ ఎలా మొదలైందో చెప్పాడు డాక్టర్ రామకృష్ణ..






రెండు చక్రాల బండికి స్టాండ్ ఎంత అవసరమో.. రెండు జీవితాల మధ్య అండర్‌స్టాండ్ కూడా అంతే అవసరం..

# ఎవరెవరుంటారు ?

ఆపదతో ఎవరు మా దగ్గరకొచ్చినా వాళ్ళను మా కుటుంబంలో ఒకరిగానే భావిస్తా అంటాడు డాక్టర్ రామకృష్ణ. మొదట్లో ఆర్థో సమస్యలతో బాధపడుతున్న పేదవాళ్లకు ఉచితంగా ఫిజియోథెరపి చేసేవాడాయన. సికింద్రాబాద్, ఖార్ఖానా దగ్గర ఆయన నడుపుతున్న 'హెల్త్‌కేర్ సెంటర్'లో 50 పడకలు ఉన్నాయి. ప్రస్తుతం మొత్తం 36 మంది పేషెంట్లు ఉండగా వీళ్ళలో న్యూరో, పెరాలసిస్, ఆర్థో, అల్జీమర్స్, క్యాన్సర్, లెప్రసీ, ఎయిడ్స్ పెషంట్స్ ఉన్నారు. ఆహారం, దుస్తులు, వైద్యం, వసతితో పాటు వాళ్ళకు ఏ సమస్య వచ్చినా ఆయనే చూసుకుంటాడు. వీళ్లలో 80 శాతం మంది ఎప్పుడు చనిపోతారో కూడా తెలియదు. 20 శాతం మంది మాత్రమే రికవరీ అయ్యే అవకాశం ఉంది. చనిపోతారని వాళ్ల బాధను చూస్తూ వదిలేస్తే అది మానవత్వం ఎలా అవుతుంది? అని అంటారు డాక్టర్ రామకృష్ణ. ఫస్ట్ ఫ్లోర్‌లో కొంచెం నడిచేవాళ్ళు, సెకండ్ ఫ్లోర్‌లో ఉన్న ఐసియూలో కండీషన్ సీరియస్‌గా

















నేనే బాగుండాలి అనుకోవడం స్వార్థం ! అందరూ బాగుండాలి అనుకోవడం మంచితనం !!












ఉన్నవాళ్ళు ఉన్నారు. ఏదైనా ఎమర్జెన్సీ కేసు ఉంటే వెంటనే ఆస్పత్రికి తరలించడానికి ఒక బృందం ఉంది. నా భార్య సపోర్ట్ ఉంది కాబట్టే ఇదంతా చెయ్యగలుగుతున్నా. ఆమె కూడా ఇక్కడే నర్సుగా పనిచేస్తోంది' అని చెప్పారు రామకృష్ణ.

## కార్పొరేట్ రాకతో...

ఒకప్పుడు ఉన్న 50 బెడ్స్‌ని నిధులు లేక తగ్గించుకోవాల్సి వచ్చింది. సంస్థ స్థాపించిన పది సంవత్సరాల వరకు ఎవర్నీ సాయం అడిగేవాళ్లం కాదు. నాకో బిజినెస్ ఉంది. పేషంట్ల ఇంటికి డాక్టర్లని, నర్సులను, కేర్‌టేకర్స్‌ని పంపించేవాడిని. అక్కడి నుండి నాకు రెవెన్యూ బాగా వచ్చేది. దాంతో హ్యాపీగా రన్ చేశా. 2016 వరకు అది బాగానే నడిచింది. 2017లో కార్పొరేట్ ఆస్పత్రులు ఈ సెగ్మెంట్‌లోకి వచ్చాయి. వాళ్ల ముందు మా సంస్థ చిన్నదైపోయింది. వాళ్లిచ్చే ఆకర్షణీయమైన జీతాలు నేను ఇవ్వలేను. దాంతో అంతా అటువైపు మళ్ళారు. ఆదాయం తగ్గడంతో ఈ 'హెల్త్‌కేర్ సెంటర్'ని నడపడం కష్టంగా మారింది. సాధారణ వృద్ధులైతే అన్నం, పండ్లు పెడితే, దానికి నెలకు నాలుగైదు వేల రూపాయలకు మించి ఖర్చు కాదు కానీ, మా దగ్గర ఉన్నవాళ్లంతా పేషంట్లే. క్రిటికల్ కండీషన్‌లో ఉన్నవాళ్లకు యాంటి బయాటిక్స్ ఇవ్వాలి. వాటివల్ల ఒక్కొక్కరికి నెలకు 30వేల రూపాయలదాకా ఖర్చవుతుంది. ఖర్చు చూసి మన ముందే అలా చనిపోతుంటే చూడలేం కదా? ఎవరైనా సాయం చేసే వాళ్ళు వస్తే.. మళ్ళీ యాభై కంటే ఎక్కువమందికి సేవ చేస్తాం అని చెప్పారాయన. కేర్ సెంటర్‌ని నడపడానికి ఇప్పుడు ఇక్కడున్న వృద్ధుల పిల్లలు కొంతమంది సాయం చేస్తున్నారు. మరికొంత మంది వృద్ధులు తమ పెన్షన్‌ని రామకృష్ణకి సాయంగా ఇస్తున్నారు.

## అనాథలతో పాటు...

ఆస్పత్రుల్లో, బస్టాండ్‌లలో వదిలేసిపోయిన, అనాథ పేషంట్లను కూడా తీసుకొచ్చి వైద్యసేవలు అందిస్తున్నాడు

రామకృష్ణ. కొంతమంది తమ తల్లిదండ్రులను చేర్పించి డబ్బులు ఇస్తున్నారు. కొంతమంది ఇక్కడే వదిలేసి పోతారు. ఫోన్ చేసినా ఎత్తరు. వాళ్లు ఇక్కడే బ్లాక్ అయిపోతారు. వీళ్లేమో మా అబ్బాయికి కాల్ చెయ్యమని బతిమిలాడుతారు. చేస్తే వాళ్ళు ఫోన్ ఎత్తరు. ఫోన్ చేయడం వేస్ట్ ! వీళ్లందరికీ వైద్యసేవలు అందించడానికి ఒక డాక్టర్ల బృందం ఉంది. డాక్టర్ ఆనంద్, కిమ్స్ ఐసియూ ఇంచార్జ్ డాక్టర్ ప్రమోద్ రోజూ వచ్చి వాలంటీర్‌గా సర్వీస్ చేసి వెళ్తారు. 'నాతో పాటు ఐదుగురు నర్సులూ ఉన్నారు' అని చెప్పారు రామకృష్ణ.

**ఎవరైనా ఈ సంస్థకు సాయం చేయాలంటే,**

## Bank Account Details :

| | | |
|---|---|---|
| Bank Account Name | : | RKS Mother Teresa Foundation |
| Bank Account Number | : | 37022243707 |
| IFSC Code | : | SBIN0020766 |
| Bank Name | : | State Bank of India |
| Branch Name | : | Vikrampuri |
| Google Pay | : | +91 9676532323 |
| Phone Pay | : | +91 9676532323 |

## అమ్మను బ్రతికించిన ఎన్.ఆర్.ఐ. తనయులు



**ఆ**స్తులు ముఖ్యం కాదు అమ్మ ముఖ్యం అని అమెరికా నుంచి వచ్చి అమ్మను బ్రతికించుకున్న అన్న తమ్ముళ్లు..

ఒకరు అమెరికాలో టాప్ 10 డాక్టర్స్ లో ఒకరు రాజాశ్రీనివాస్.. మరొకరు అమెరికా తానా అధ్యక్షులు తాళ్లూరి జయశేఖర్..

రెండు నెలల కోట్ల రూపాయల ఆదాయం వదులుకొని 60 రోజులకు పైగా హైదరాబాద్ ప్రముఖ హాస్పిటల్ ఎ.ఐ.జి.లో కరోనాతో కొన ఊపిరితో పోరాడుతున్న తల్లి భారతమ్మ గారు ఉన్న ఐ.సి.యు. రూములో అమ్మతో పాటు ఉండి అమ్మను కంటికి రెప్పలా చూసుకుంటూ జన్మనిచ్చిన అమ్మను బ్రతికించుకున్నారు ఈ అన్నదమ్ముళ్ళు..

ఈ ప్రపంచంలో ఈ భూమి మీద జన్మనిచ్చిన తల్లిదండ్రులను మించిన ఆస్తి, తల్లిదండ్రులను మించిన దైవం లేదు అని నేటి సమాజానికి, నేటి యువతకు తెలియజేసిన వీరిని ఎన్ని ఎంత పొగిడినా తక్కువే..



జీవితంలో మనిషికి కావలసింది ఆస్తులూ అంతస్తులూ కాదు. కష్టాల్లో ఉన్నప్పుడు నేనున్నానని ధైర్యం ఇచ్చే నేస్తం.